ప్రియురాలి కూతుర్ని పెళ్ళిచూపుల్లో చూసిన అతడు తీసుకున్న నిర్ణయం ఏమిటి?

# నువ్వునాక్కావాలి

పచ్చిగోళ్ళ సుధ
కథ

బస్సు దుమ్ము రేపుకుంటూ వచ్చి ఆగింది.

"ఛ వెధవ రోడ్లు... ఎక్కడ చూసినా దుమ్ము... తెల్లని డ్రస్ వేసుకుని బస్ఎక్కితే ... దిగేటప్పటికి ఏ కలర్ డ్రస్సో తెలియకుండా పోతుంది. ఆఫీసు శలవుపెట్టి అరగంట పైన ముస్తాబయ్యాడు... ఏమిటి లాభం...?" తిట్టుకున్నాను చైతన్య.

"ఏమిటయ్యా... ఆలోచిస్తూ... ఇక్కడే నిలబడిపోయావ్... బస్సు వచ్చి పదినిముషాలైంది. రావయ్యా... రా... ఆ బస్సు కాస్తా. దాటిపోతే... మళ్ళీ ఆరుగంటలక్కానీ బస్ లేదు..." కంగారుపెట్టాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

"పదండి..." అంటూ బస్వైపు నడిచాడు చైతన్య.

ఇద్దరూ బస్ ఎక్కగలిగారు. పేరయ్యగారు ముందుగానే తన మాసిన టవలు సీట్లో వేసి వుంచడం వలన సీటు కూడా వుంది. (బహుశా ఆ మాసిన టవలు ఎవరూ ముట్టుకుని వుండరు)

"హమ్మయ్య.. బస్సులోపడ్డాం... రెండుగంటలు ఓపికపడితే... సీతయ్యపేటలో వుంటాం" ముక్కుపొడిపీలుస్తూనే మాట్లాడుకుపోతున్నాడు.

"పేరయ్యగారూ...! మీరే చెప్పండి... ఇప్పుడు నాకేమంత వయసు ముదిరిపోయిందని నాపెళ్ళికి అక్కాబావ అంతకంగారు పడిపోతున్నారు? ఈ పెద్దవాళ్ళకి చిన్నవాళ్ళ మనసులను అర్థం చేసుకోవడం బొత్తిగా తెలియదు..." విసుగ్గా అన్నాడు చైతన్య.



"ఏమిటయ్యా... ఇంకా నువ్వు చిన్నపిల్లాడివా..? ఆరేళ్ళ క్రితం పెళ్ళి చేసివుంటే ... ఈ పాటికి ముగ్గురు పిల్లలు పుట్టుండేవారు. నా మాటకొస్తే... ఇంకా సరిగ్గా మీసమైనా మొలవకుండానే నాపెళ్ళాం కడుపుపండింది... బొత్తిగా రోజులు మారిపోయాయయ్యా..."

పేరయ్య భారీ గొంతుకు బస్సులో

:షం అంతా... వాళ్ళిద్దర్నే చూస్తుంటే... మూగగా వుండిపోయాడు చైతన్య.

అతని మనసు అప్పుడే పెళ్ళికి అంగీకరించకపోయినా... 'సీతయ్యపేట' అనగానే... ఎందుకో మనసు ఉల్లాసంగా ఊగుతోంది. మరొక్కసారి ఆ ఊరువెళ్ళాలనిపిస్తోంది. మరిచిపోలేని ఆ క్షణాలు అతని మనసులో ప్రతిక్షణం మెదులుతూనేవున్నాయి. మనిషికి జీవితానికి సరిపడా కొన్ని క్షణాలు మాత్రమే మిగిలుంటాయి. అలాంటివి ఎప్పుడో ఒకప్పుడు ప్రతిమనిషికీ ఎదురవుతూనే వుంటాయి.

ఆమె ఇప్పుడు అక్కడవుందో... లేదో..? అయినా పదేళ్ళ క్రితం మాట ఆమెలో ఎంతో మార్పురావచ్చు. ఇప్పుడు తను కనిపిస్తే పలుకరిస్తుందా..? గుర్తుపట్టగలదా? ఏమో.. అప్పటికి మామూగు మీసాల పద్దెనిమిదేళ్ళ వయసు తనది. అప్పటికి ఆమె వయసు బహుశా ఇరవైఐదు ముప్పైకి మధ్యలో వుండొచ్చు. అయినా అలా అనిపించదు.

అప్పటికన్నా ఇప్పుడు తనకి బాగా ఒళ్ళు వచ్చింది. మీసాలు దట్టంగానే పెంచాడు. మొన్నేదో సినిమా చూసినప్పటినుండీ... (అదే గ్యాంగ్ లీడరనుకుంటాను) అందులో హీరోలా చిరుగడ్డం కూడా పెంచుతున్నాడు మరి... ఇప్పుడు ఆమెకు తను ఎదురుపడితే... ఎలా రియాక్టు అవుతుందో? చైతన్య ఆలోచనల మధ్య పేరయ్యగారి గొంతు చోటుచేసుకుంది.

"ఏమిటయ్యా... పెళ్ళికొడకా... అప్పుడే పెళ్ళి కూతురి గురించి ఆలోచనలా...? ఇప్పటివరకూ పెళ్ళివద్దన్నావు... అయినా ఈ కాలం కుర్రాళ్ళే ఇంతయ్యా..." అంటూన్న పేరయ్యగారి మాటలను పక్కకు గెంటేసి మళ్ళీ ఆలోచనలలో మునిగిపోయాడు.

పదేళ్ళ క్రితం... అక్క బావగారు సీతయ్యపేటలో వుండేవారు. బావగారి జాబ్ నిమిత్తం అక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. శలవులకు తను అక్క దగ్గరకు వెళ్ళాడు. ఆ పల్లెటూళ్ళో తనకి కాలక్షేపం కరువైంది. అక్కచేసిన పిండివంటలు, రుచికరమైన భోజనం లాగించడం... ఊరంతా తిరిగిరావడం... రాత్రి పడుకోవడం ఇంతే... రెండు రోజులు తిరిగేసరికి ఇక తిరగడానికి ఊరులేకపోయింది.

బావగారు ఆఫీసులో అక్కవంటగదిలో... కుస్తీపడుతుంటే... తనకు పిచ్చెక్కేది. ఆమాటే... అక్కతో అనేసాను. "ఇక వెళ్ళిపోతానంటూ"! అక్క ప్రేమ నన్ను మరో ఇరవైరోజులు ఆపేసింది.

ఆ ఇరవైరోజుల్లోనూ... తన జీవితంలో మరువలేను. ఎన్నో సంఘటనలు జరిగిపోయాయి. మిగిలిపోయాయి. ఆమె పరిచయం ఆనందమయం. అద్భుతం— అమృతం! ఆమె పేరు చెప్పలేదు కదూ! ఆమెలానే ఆమె పేరు కూడా... ఎంతో అందంగా వుంటుంది. ఆమె పేరు నైవేద్య.

"ఇదిగో... చైతన్యబాబూ... కాసిన్ని టీనీళ్ళు పోయించు. నోరు ఎండిపోయింది" గాలి దుమారంలా పేరయ్యగారి మాటలు చైతన్య ఆలోచనలు గెంటేసాయ్.

"అలాగేనండి... అలాగే... ఇదిగో టీ

అబ్బాయ్... ఒక టీ ఇలా ఇవ్వు'' అంటూ ఒక ''టీ'' అందుకుని పేరయ్యగార్కి అందించాడు.

''నువ్వు కూడా తీసుకోవయ్యా... ఉషారుగా వుంటావ్. అసలే పెళ్ళి కొడుకువి...'

అంటూ చప్పరిస్తున్న పేరయ్యగారు వూరుకొని మరి మాట్లాడలేదు.

అదే సమయమనుకున్న చైతన్య ఆమె జ్ఞాపకాలలోకి దూరిపోయాడు.

ఏమీతోచక పెరట్లో అటూ ఇటూ తిరుగుతున్న తనని పిలిచి ''ఏరా... తమ్ముడూ... నీకు పుస్తకాలంటే ఇష్టం కదా... చలం సాహిత్యం— ప్రేమ్‌చంద్ సాహిత్యం — శ్రీ శ్రీ మహాప్రస్థానం— అన్ని పుస్తకాలూ వున్నాయ్. చదువుకోకూడదూ...? అడిగింది.

''అంత మంచి పుస్తకాలు చదవడం నువ్వెప్పట్నుంచి మొదలుపెట్టావే...?'' ఆశ్చర్యంగా అడిగాను.

''నేను కాదురా... ఎదురింటావిడ. పాపం ప్రేమించిన వాడు మోసం చేసాడట. ఆమె ఒక బిడ్డకు తల్లి. ఈ సమాజం అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక తన బిడ్డ ఎక్కడ బాధపడుతుందోనని... తనకి దూరంగా వుంచి చదివిస్తోంది. ఒంటరిగా ఆవిడ బ్రతుకుపోరాటం చూస్తుంటే... జాలేస్తుంది. చాలా మంచిమనిషి. ఈ ఊరంతా ఆమెని వెలివేసినట్టు చూస్తారు. అప్పుడప్పుడు నేనే పలుకరిస్తాను. చిన్నగా నవ్వి ఊరుకుంటుందంతే! అంది.

అక్క చెప్పడమే తరువాయి డ్రస్ వేసుకుని వాళ్ళింటికి బయలుదేరాను.

నాకసలు ఆమె పరిచయం లేకపోయినా... ధైర్యంగానే తలుపుతట్టాను.

ఆమె తలుపుతెరిచింది.

అక్క చెప్పినట్టు ఆమెకు అందమైన మనసేకాదు... అందం కూడా ఇచ్చాడు భగవంతుడు. చాలా అందంగా వుంది. భుజంట్టూ కొంగు కప్పుకుని ఎంతో నిండుగా, నిరాడంబరంగా ఉన్న ఆమెను చూస్తుం



ఓ... నాకెందుకో ఏదోలావుంది. మాటలక
ందని భావన— అది ఆమె కళ్ళలో ఏదో ఆకర్షణ. మెరుస్తున్నట్టున్న ఆకళ్ళలో ఆశ్చర్యం నాకు కనిపించింది.

వెంటనే నన్ను నేను పరిచయం చేసేసుకున్నాను.

"అలాగా... రండి... కూర్చోండి.." అంది.

"మీ దగ్గర మంచి మంచి పుస్తకాలుంటాయని అక్క చెప్పింది... తీసుకుందామని" అంటుండగానే ఆమెలోపలికి వెళ్ళి పుస్తకాలు తెచ్చి నా ముందుపెట్టింది... నేనెంత త్వరగా అక్కడ్నుంచి వెళ్ళిపోతే అంత మంచిదన్నట్టు— తీసుకుని వచ్చేసాను. మా మొదటిరోజు పరిచయంలో చాలా తక్కువ మాటలే దొర్లాయి.

ఆ తరువాతరోజు మళ్ళీ వెళ్ళాను. చదివేసిన పుస్తకం ఇవ్వడానికి. అప్పుడే ఆమె ప్రకృతి సౌందర్యాన్ని గీస్తోంది" అబ్బో... మీకు ఆర్ట్ కూడా వచ్చా...? చాలా నేర్చుకోవాలి అంటూ కూర్చున్నాను.

ఆమె చిన్నగా నవ్వి... లోపలికి వెళ్ళి మరిన్ని కాగితాలు తెచ్చి నా కందించింది.

ఒక్కొక్కటి చూస్తుంటే... ఆనందం. ఆశ్చర్యం, ఉద్రేకం, ఆమె గీసినబొమ్మలు అవి, స్వీట్ ఆర్ట్స్. లవర్స్ ఒకరి కౌగిలిలో ఒకరు. మాతృత్వం... తల్లిచనుబాలు త్రాగుతూ బిడ్డ. అలా ఎన్నో భంగిమలలో ఎన్నో ప్రేమ కావ్యాలు. అలా చూస్తూ వుండిపోయాను.

ఆమె 'టీ' తీసుకువచ్చింది. నాకు తెలియకుండానే అందుకని సిప్‌చేసాను. చాలా రుచిగా వుంది. వంట కూడా బాగా చేస్తుందన్నమాట అనుకున్నాను.

'వెళతానండి—' అంటూ వచ్చేసాను. మరోరోజు— మరోజు—

అలా పదిరోజులు గడిచిపోయాయి. ఆమెకూ నాకూ మధ్య స్నేహం ఏర్పడింది. ఇప్పుడు బోర్ లేదు. ఆ ఊరువదలి వెళ్ళాలని పించడంలేదు. తిండికోసమే అక్క దగ్గరకు వెళుతున్నాను. ఊరు ఎలా వుందో... మళ్ళీ ఒక్కసారైనా ఊళ్ళో అడుగుపెట్టలేదు. నా ప్రవర్తనకు అక్క ఆశ్చర్యపోయేది. నేను త్వరగా ఎవరితోనూ స్నేహం చేయను. అలాంటిది ఆమెతో... అంత స్నేహంగా వుండటం అక్కకు ఆశ్చర్యమే కాక— బాధ కూడా కలిగించింది. ఎందుకంటే... అప్పటికే ఇరుగు పొరుగువారు చెవులు కొరుక్కుంటున్నారట. ఆ మాటే నా దగ్గరంది. నేను పట్టించుకోలేదు.

వెళుతూ... వస్తూనే వున్నాను. పగలంతా ఆమె దగ్గర, రాత్రి ఆమె ఊహల్లో ఇరవైనాలుగ్గంటలు ఇరవై నాలుగు క్షణాలుగా రాలి పడిపోతుంటే కాలం విలువ మొదటిసారిగా తెలుసుకున్నాను.

అన్నాళ్ళ పరిచయంలోనూ... ఆమె మనసేమిటో నాకర్థం అవలేదు. తనంటే ఇష్టమో... లేదో తెలుసుకోవాలంతే ఎలా? ఆలోచించిన నేను ఒకరోజు ఆమె ఇంటికి వెళ్ళడం మానేసాను.

ఆ మర్నాడు—

అదే... తన జీవితానికి మధురమైన రోజు— మరిచిపోలేని రోజు—

తన యవ్వనానికి మొదటిసారిగా రుచి

చూపించిన రోజు. ఆమె తలుపు తెరువగానే మొదట మాట్లాడినమాట ''నిన్న ఎందుకు రాలేదు— ఏడ్చేసాను తెలుసా...'' అంది కళ్ళు తడి అవుతుంటే—

''ఎందుకూ...?'' ఏం ఎరుగనట్టు అతి తేలిగ్గా అన్నాను. ఆమె నావైపు చూస్తుండిపోయింది—

ఆమె అంటే నాకిష్టం. ఆమె అంతే నాకు జాలి. ఆమెకు జరిగిన అన్యాయానికి ప్రతిక్షణం నేను బాధపడతాను— ఆమె ఒంటరి జీవితానికి తోడుగా వుండిపోవాలని కూడా అనిపిస్తుంది— తన ప్రేమను వ్యక్తపరుచుకోవడానికి ఏదో ఒకటి చేయాలనిపిస్తుంది. ఆమె ఎదురుగా కూర్చుంటే తన మనసు మనసులో వుండదు. ఇద్దరికీ వయసు తేడావున్నా ఆ వయసు గుర్తుకురాదు!

''కూర్చోండి'' కుర్చీ చూపించింది.

ఆమెనే చూస్తున్నాను—

పరుగున లోపలికి వెళ్ళిపోయింది— నేనూ వెళ్ళాను.

'చైతూ! నువ్వు నా కన్నా చాలా చిన్నవాడివి. అయినా ఎందుకో నువ్వంటే నాకు చాలా ఇష్టం. నీ స్నేహం ఎప్పుడూ ఇలాగే పొందాలనిపిస్తోంది. ఒంటరిగా ఇన్నేళ్ళూ... ఏ ఆశలూ... కోరికలూ లేకుండానే ... గడిపేసాను.

నీ స్నేహంతో ఈ మోడుకు ఆశలు చిగురించాయ్. నాకంటూ ఎవరూలేరు. ఉన్న ఒక కూతుర్నీ దూరంగా వుంచే దురదృష్టం కలిగింది. చైతూ! మనిషికి తోడు చాలా అవసరం— కష్టంలో రెండుకన్నీటి బొట్లు. సుఖంలో ఓ చిన్న నవ్వు పంచుకునే — పంచి పెట్టే సాటి మనిషి కావాలి. అందరూ నన్ను అంటరానిదానిలా చూస్తున్నా... మొదటిగా ధైర్యంగా నా ఇంట్లోకి అడుగుపెట్టి నాతో స్నేహం చేసింది నువ్వే...!

''నైవేద్యా...!'' అనబోతున్న నన్ను వారించింది. నన్ను మాట్లాడనీయ్. ఇప్పటివరకూ వినే మనసే లేక కరువయ్యారు...



## శిక్ష!

ముద్దాయిని కోపంగా ప్రశ్నించాడు జడ్జి ''హత్య చేస్తే శిక్షపడుతుందని తెలిసి కూడా ఎందుకు చేశావా హత్య?''

''వారం రోజుల్లోగా ఎలాగైనా బెయిల్ వచ్చేస్తుంది, కదాని!''

''...!?!''

—ఎం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

అంటూ మళ్ళీ మొదలుపెట్టింది.

క్షణికమైన ఉద్రేకానికి నాజీవితాన్ని బలి చేసుకున్నాను. నా తప్పులేకపోయినా ఈ సమాజానికి ఒక నేరస్థురాలిలా కనిపిస్తున్నాను. నాకు తనివితీరా ఏడ్వాలనివుంది. ఇలా ఒంటరిగా కాదు... నీ గుండెల్లో తల ఆన్చి... నాకు చచ్చిపోవాలని వుంది. ఇలా అనాథలా కాదు నీ ఒడిలో నీదానిగా... అంటూన్న ఆమెనుండి ఇక మాటలు రావడంలేదు. ఆవేశం తప్ప.

"నైవేద్యా...!" ఆమె దగ్గరగా వెళ్ళాను మొదటిసారిగా... ఆమె ముఖాన్ని నా రెండు చేతుల మధ్యకూ తీసుకున్నాను. అందమైన కళ్ళలో కన్నీటి వరద.

"నైవేద్యా! నీకు నేనున్నాను"ఆవేశంలోనే అన్నాను.

ఆమె ఒక్కసారిగా నాగుండెల్లోకి ఒదిగిపోయింది. తొలిసారి ఆడస్పర్శ నా యవ్వనాన్ని ఉద్రేకపరిచంది. అప్పటివరకూ అణచిపెట్టిన ఆమె కోరికలు పురివిప్పాయి. అనుకోకుండా తప్పు జరిగిపోయింది. ఆమె నా శరీరమంతా ముద్దుల వాన కురిపించింది ఉక్కిరిబిక్కిరి చేసింది.

ఆ తర్వాత... ఇద్దరం ఆక్షణంలో ఎంత ఆనందించామో... అంతగానూ ఏడ్చేసాము. .. ఒకళ్ళనొకళ్ళం ఊరడించుకున్నాం... తప్పులేదని సముదాయించుకున్నాం... ప్రకృతి సహజమైన ఈ కోరికను కాదనలేని మన పరిస్థితిక్తి మనం తలవంచాం అంతే అని సరిపెట్టుకున్నాం. ఆ రోజు ఏడుస్తూనే నన్ను సాగనంపింది!

ఆ మర్నాడు నేను ఆమె దగ్గరకు వెళ్ళాను. ఎందుకో... ఇద్దరం మునుపటిలా మాట్లాడుకోలేకపోయాం... ఇద్దరం ఉద్రేకంతో చేసినా... తప్పు తప్పే... ఇద్దరి మనసుల్లో అదే ఆలోచన. ఇద్దరం ఒకర్ని ఒకరు చూసుకుంటూ ఆరోజు గడిపేసాం!

ఆ మర్నాడు అనుకోకుండా మా ఊరు వెళ్ళిపోవాల్సి వచ్చింది. ఆమెతో చెప్పడానికి కూడా కుదరలేదు. మనసులో బాధను మభ్యపెట్టి మా ఊరు బయలుదేరాను. అక్కడ్నుంచివచ్చినా ఆమె జ్ఞాపకాలు మరువలేకపోయాను—

మరికొద్దిరోజులకే బావగార్కి ఆ ఊరి నుండి ట్రాన్సఫర్ అయి వచ్చేయడంతో మరి ఆ ఊర్కి వెళ్ళే అవకాశం రాలేదు. మళ్ళీ ఇలా తనకి పెళ్ళి సంబంధం అంటూ పేరయ్యగారు లాక్కెళ్ళకపోతే. ఈ సీతయ్యపేట వెళ్ళే అదృష్టం మరిరాకపోనేమో...! ఒక్కసారి ఆమె కనిపిస్తే బాగుండును. ఎందుకో ఆమెను చూడాలనివుంది.

"ఏమిటయ్యా... ఆలోచన... ఎంతపిలిచినా... పలుకవు... మన ఊరు వచ్చేసింది దిగవయ్యా బాబూ..." కంగారుపెట్టాడు పేరయ్య చైతన్యను.

ఇద్దరూ దిగి ఊళ్ళోకి అడుగుపెట్టారు. పదేళ్ళ క్రితానికి ఇప్పటికి సంబంధం లేనంతగా ఊళ్ళో మార్పులొచ్చాయి. చాలా మారిపోయింది. ఏదీ గుర్తుపట్టలేనంతగా— పేరయ్యగారు ఒక ఇంటిముందు ఆగి—

"ఇదేనయ్యా... పెళ్ళివారి ఇల్లు... పద. .. పద... అమ్మాయిని సరిగ్గా చూడు బాబు— అందాలబొమ్మ. బాగా చదువుకుం

ది. కట్నమంటావా వాళ్ళు పెద్దగా ఇచ్చుకోలేరు. అంటూనే లోపలికి అడుగుపెట్టాడు – చిన్న పాప ఎదురై 'కూర్చోండి' అని చెప్పి తుర్రున లోపలికి వెళ్ళిపోయింది.

మరి కాసేపటికి వచ్చి 'కాళ్ళు కడుక్కోండి' అంటూ టవల్ అందించి వెళ్ళిపోయింది—

పేరయ్యగారు లోపలికి వినిపించేలా ఒక కేకవేసారు. అమ్మాయిని తీసుకురండి— అంటూ

చైతన్య సర్దుకు కూర్చున్నాడు. అమ్మాయిని చేయిపట్టుకుని తీసుకువస్తున్న ఆమెను చూస్తూ చైతన్య నిశ్చేష్టుడయిపోయాడు—

ఆమె—

ఆమె... నైవేద్య కదూ! అవును... నైవేద్య

అప్పటికీ... ఇప్పటికీ పెద్ద మార్పేంలేదు ... అక్కడక్కడ తెల్లవెంట్రుకలు తొంగి చూస్తున్నాయంతే..!

చైతన్యను చూసిన నైవేద్య పరిస్థితి కూడా అలానే వుంది. తనబిడ్డను చూసుకోడానికి వచ్చింది చైతన్యా...? ఆలోచించలేకపోయింది. పరుగున లోపలికి వెళ్ళిపోయింది

ఆమె వెనుకే చైతన్య వెళ్ళాడు. అర్థంకాక పెళ్ళికూతురు— పేరయ్యగారు ముఖముఖాలు చూసుకున్నారు.

"నైవేద్యా!" పిలిచాడు. ఆమె తలపైకెత్త లేదు.

"నైవేద్యా... నన్ను క్షమించు. ఆరోజునుండి ఈరోజువరకూ నిన్ను మరిచిన క్షణంలేదు. ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని కలలో కూడా ఊహించలేదు. పేరయ్యగారు ఈ ఊళ్ళో సంబంధం చెప్పగానే బయలుదేరాను ఎందుకో తెలుసా... నీ కోసం... ఒక్కసారి నిన్ను చూడాలని నువ్వు కనిపిస్తావన్న చిన్న ఆశ.

"చైతూ...!" ఏడ్చేసింది.

"నైవేద్యా! అప్పటి నావయసుకు ఉద్రేకమే తప్ప ఆలోచన లేదు. అందుకే నిన్ను

## భళారే!



రాజస్థాన్‌లోని కేవాబ్ అనే గ్రామవాసి 24 సంవత్సరాల చంద్‌మల్‌మాలీ అనే అతను గత 14 సంవత్సరాలుగా ప్రతిదినం ఒక కిలో బొగ్గుల్ని, అర్ధకిలో మట్టిని తింటూ వస్తున్నాడు. ఉదయం టీ త్రాగటానికి ముందుగా అర్ధకిలో బొగ్గులు మధ్యాహ్నం భోజనం తర్వాత, రాత్రి పడుకోబోయేముందు మిగతా అర్ధకిలో బొగ్గులు గుటకాయ స్వాహా చేస్తాడట. ఇక రోజులో ఎప్పుడు తినాలనిపిస్తే అప్పుడు మట్టిని భక్షిస్తాడు. ప్రక్కన స్మశానంలో తగలేస్తే వచ్చే బొగ్గులే ఆహారం!

—అన్న్యతుని రాజ్యశ్రీ

ఒంటరిగా వదలి వెళ్ళిపోయాను. ఒక నిర్ణయానికి రాలేకపోయాను. ఇప్పుడు నా నిర్ణయానికి తిరుగులేదు. నువ్వు నాదానివి. ఎవరూ అడ్డురాలేరు. నీ వయసుతో— నీ గతంతో నాకు పనిలేదు. నాక్కావలసింది నువ్వు. నేను చేసిన తప్పును సరిదిద్దుకునే అవకాశం కలిగించు—'' అర్థించాడు.

''చైతూ...! జీవితానికి చివరిదశలో వున్న నాకూ— మొదటి దశలో వున్న నీకూ— ఎలా కుదురుతుంది?

''నువ్వు నాకు కావాలి'' అంతే! దృఢంగా అన్నాడు.

ఒక్కసారి ఆలోచించు— ఆవేదనగా అంది—

''లేదు... మనమ్మాయికి మంచి వరుడ్ని చూసి పెళ్ళిచేసే బాధ్యత మనిద్దరిదీ...! నాకేం చేయలేని ఈ సమాజం గురించి నేను భయపడను! అంటూ అక్కడ వున్న కుంకుమ అందుకుని ఆమె నుదుట బొట్టు పెట్టాడు.

ఆమె అతని గుండెల్లోకి ఒదిగిపోయింది.

అంతావింటూ చూస్తున్న పేరయ్య పెళ్ళి కూతురు తృప్తిగా చూసుకున్నారు—

''అమ్మా... శైలూ'' పిలిచింది నైవేద్య.

''అంతా విన్నానమ్మా... చైతన్యగారు నాకు తండ్రి కాదమ్మా... దేవుడు'' అంది.

శైలూని దగ్గరకు తీసుకున్నాడు చైతన్య.

నైవేద్య చైతన్య పేరయ్యగారి కాళ్ళ మీదకు వంగారు. నాలుగు అక్షింతలు జల్లి దీవించారు పేరయ్యగారు. నువ్వు చేసిన పని ఆదర్శవంతమైనదయ్యా' అన్నట్టున్నాయి పేరయ్యగారి చూపులు.

*



డిజైన్: కె.రేఖ(అమలాపురం)